క్లుప్తంగా

తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : గ్రామాల్లో తాగునీటి సమస్యలు లేకుండా తగుచర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తాడ్వాయి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. అధికారులు గ్రామాల్లో పర్యటించి తాగునీటి సమస్యలు ఉన్న గ్రామాలను గుర్తించాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా వచ్చే నీరు సక్రమంగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటిపై అధికారులు అశ్రద్ధ చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ, ఎంపీవో హెప్సిబారాణి, ఏఈలు ఉన్నారు.

యాగశాల నిర్మాణం కోసం విరాళం



మాచారెడ్డి : మండలంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలోని యాగశాల నిర్మాణం కోసం సదాశివ నగర్ మండలం భూంపల్లి గ్రామానికి చెందిన ఇదులాయి సాయి రెడ్డి,గోదావరి దంపతులు శనివారం రూ.2.60 లక్షలు విరాళంగా అందజేశారు. స్వామి వారి కృపకు పాత్రులు కావడానికే యాగశాల నిర్మాణం కోసం విరాళాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. ఆలయ పూజారులు దాతలకు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సంతోష్ అర్చకులు నరసింహాచార్యులు, గ్రామస్తులు ఉన్నారు.

‘దళితబంధు’ను అమలు చేయకపోతే నిలదీస్తాం



భిక్కనూరు : సీఎం రేవంత్‌రెడ్డి దళిత బంధు పథకాన్ని అమలు చేయకుంటే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలను నిలదీస్తామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పొట్టిగిని లక్ష్మణ్ అన్నారు. శనివారం వారు భిక్కనూరులో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో దళితబంధును రూ. 12 లక్షల వరకు పెంచుతామని కాంగ్రెస్ నేతలు హామీలిచ్చి ఇప్పుడు ఈ ఊసే ఎత్తడం లేదన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు రామస్వామి, నియోజకవర్గ ఇన్‌చార్జీలు చందు, రమేష్,రాజు, పోచారం రవిలు పాల్గొన్నారు.

పాఠశాలలో జగ్జీవన్ రామ్ జయంతి



బిచ్కుంద(జుక్కల్) : మండలంలోని ఎస్సీవాడ పాఠశాలలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతిని నిర్వహించారు. ప్రధాన ఉపాధ్యాయులు రచ్చ శివకాంత్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. జగ్జీవన్ రాం పేద వర్గాల కోసం ఎంతో కృషి చాశారని ఆయన అడుగు జాడల్లో నడవాలన్నారు.

కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల కమిటీల నియామకం



లింగంపేట(ఎల్లారెడ్డి): కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా మాలోత్ ప్రకాష్‌నాయక్‌ను నియమిస్తూ ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు శనివారం నియామక పత్రం అందజేశారు. అలాగే లింగంపేట మండల ఎస్టీ సెల్ చైర్మన్‌గా ధారావత్ పీర్‌సింగ్‌ను నియమించి నియామాక పత్రం అందజేశారు.

మైనారిటీ సెల్ ఎన్నికల పరిశీలకుడిగా..



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి నియోజకవర్గ మైనారిటీ సెల్ ఎన్నికల అబ్జర్వర్‌గా ఇమామ్‌ను నియమించినట్లు కాంగ్రెస్ నాయకులు శనివారం తెలిపారు. తెలంగాణ మైనార్టీ సెల్ వైస్ చైర్మెన్ ఫర్హాన్ అజ్మీ, ఇమామ్‌ను నియోజకవర్గ అబ్జర్వర్‌గా నియమించినట్లు వారు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ సహాయ ఇన్‌చార్జీగా..



లింగంపేట(ఎల్లారెడ్డి): జహీరాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ సహాయ ఇన్‌చార్జీగా రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి రఫీయోద్దీన్‌ను నియమిస్తూ ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు టీ మైనార్టీ ఇన్‌చార్జి ఫారెన్ అజీం ఉత్తర్వులు విడుదల చేశారు.



బాన్సువాడలో టిఫిన్ బైఠక్‌లో పాల్గొన్న బీజేపీ నాయకులు



దోమకొండలో..



రాజంపేటలో..

బీజేపీ ఆధ్వర్యంలో టిఫిన్ బైఠక్

జిల్లాలోని ఆయా నియోజకవర్గాల్లో శనివారం బీజేపీ ఆధ్వర్యంలో టిఫిన్ బైఠక్ కార్యక్రమాన్ని శనివారం విజయవంతంగా నిర్వహించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు తమ ఇళ్ల నుంచే టిఫిన్ బాక్స్‌లు తెచ్చుకోగా మిగితా వారికి స్థానికంగా టిఫిన్ సెంటర్ల నుంచి టిఫిన్ తెప్పించారు.



జంగంపల్లిలో టిఫిన్ బైఠక్‌లో పాల్గొన్న బీజేపీ నాయకులు



బీబీపేటలో..



దేవునిపల్లిలో



మాచారెడ్డిలో..



మద్నూర్‌లో ప్రసాద్ పటేల్‌ను సన్మానిస్తున్న నాయకులు

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



మాచారెడ్డిలో బీజేపీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లావ్యాప్తంగా బీజేపీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. వాడవాడలా బీజేపీ జెండాలను ఆవిష్కరించారు.

– సదాశివనగర్/మాచారెడ్డి/ భిక్కనూరు/ ఎల్లారెడ్డి రూరల్/కామారెడ్డి రూరల్



జంగంపల్లిలో..



అన్నాసాగర్‌లో..



దేవునిపల్లిలో..



సదాశివనగర్‌లో..

ప్రచార రథాలు ప్రారంభం



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డిలో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ శనివారం బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచార రథాలను ప్రారంభించారు. బీఆర్‌ఎస్ జహీరాబాద్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనుల పరిశీలన



నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని నెమ్లి గ్రామంలో శనివారం ఎంపీవో రాము ఉపాధి హామీ పనులను పరిశీలన చేశారు. ప్రతి గ్రామంలో ఉపాధి పనులను పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణలో జరగాలన్నారు. కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.

మోడల్ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ప్రవేశ పరీక్ష కోసం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపాల్ భానుమతి తెలిపారు. మోడల్ స్కూల్‌లో ఏ, బీ కేంద్రాలతో పాటు, ఉన్నత పాఠశాల్లో ఒక పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. మోడల్ స్కూల్ ఏ, బీ సెంటర్లలో 400 మంది విద్యార్థులు, మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 136 మంది పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. అలాగే మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 వరకు 7 నుంచి 10వ తరగతులకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. 7,8వ తరగతుల విద్యార్థులకు సదాశివనగర్ మోడల్ స్కూల్‌ల్లో 9, 10వ తరగతుల విద్యార్థులకు ఉన్నత పాఠశాలలో ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నట్లు తెలిపారు.మార్నింగ్ సెషన్ పరీక్ష రాసే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఉదయం 9గంటలకల్లా చేరుకోవాలని, మధ్యాహ్నం సెషన్ పరీక్ష ఉన్న విద్యార్థులు ఒంటి గంటకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తమ వెంట ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను తీసుకురావద్దని సూచించారు. కేవలం హాల్ టికెట్‌తో పాటు పరీక్షా ప్యాడ్, బాల్‌పెన్, పెన్సిల్, రబ్బర్‌ను తెచ్చుకోవాలన్నారు.



హాల్‌టికెట్ నంబర్లు వేస్తున్న టీచర్లు

ఇన్‌చార్జి ఎంపీడీవో పర్యటన



భిక్కనూరు : మండలంలోని నాలుగు గ్రామాల్లో ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో నీటి సరఫరా విషయమై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సిద్దరామేశ్వరనగర్, గుర్జకుంట, ర్యాగట్లపల్లి, బస్వాపూర్ గ్రామాల్లో ఆయన పర్యటించి నర్సరీలను, వీధులను పరిశీలించారు. జీపీ కార్యదర్శులు సౌజన్య, దయానంద్, లత ఉన్నారు.

సమాచారం..

నేడు ఉమ్మడి మండలాల బీఆర్‌ఎస్ ఆత్మీయ సమావేశం


భిక్కనూరు : మండల కేంద్రంలోని ఎస్వీగార్డెన్‌లో భిక్కనూరు, రాజంపేట ఉమ్మడి మండలాల బీఆర్‌ఎస్ శ్రేణుల ఆత్మీయ సమావేశాన్ని ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు భిక్కనూరు మండల బీఆర్‌ఎస్ ప్రధానకార్యదర్శి అత్తెల్లి శ్రీనివాస్ తెలిపారు. ఆయన శనివారం భిక్కనూరులో విలేకరులతో మాట్లాడుతూ ఈ సమావేశానికి బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, కామారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి గంప గోవర్దన్, జహీరాబాద్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ హాజరవుతున్నారన్నారు.

ఆధ్యాత్మికం

వేంకటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని శబరి మాత ఆశ్రమంలోని వేంకటేశ్వరాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు భక్తి శ్రద్ధలతో భజన చేసుకుంటూ వెంకటేశ్వరా స్వామి చిత్రపటంను ఆలయం ఆవరణలో చావ తీశారు.ఈ కార్యక్రమంలో భక్తులు సిద్దిరాములు, సూర్యం తదితరులున్నారు.

బాల ఆంజనేయుడి విగ్రహ ప్రతిష్ఠ



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : మండలంలోని భిక్కనూరులో బాల ఆంజనేయుడి విగ్రహాన్ని శనివారం ప్రతిష్ఠించారు. గ్రామంలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఉత్సవాల అనంతరం ఆలయంలో బాల ఆంజనేయుడు, గణపతి, శివుడు, నంది విగ్రహాలను ప్రతిష్ఠించారు. అన్నదానం చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భజరంగ్‌దల్, హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నుంచి భారీగా వలసలు

- కాంగ్రెస్‌లో చేరికకు రంగం సిద్ధం
- పార్టీ మారేందుకు సమాయత్తమైన డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి
- బీఆర్‌ఎస్ పార్టీ గ్రామాధ్యక్షులు కూడా..

బీబీపేట : బీబీపేట మండలం నుంచి బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడానికి రంగం సిద్ధమైంది. నేడు గాంధీ భవన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరనున్నట్లు సమాచారం. ఇన్నేళ్లుగా బీఆర్‌ఎస్ పార్టీలో ఉంటూ ఒక్కసారిగా మండలంలోని ఆయా గ్రామలకు చెందిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు సుమారుగా 100 మందికి పైగా కాంగ్రెస్‌లో చేరనున్నట్లు వారు తెలిపారు. డీసీఎంఎస్ ఉమ్మడి జిల్లా వైస్ చైర్మెన్ ఇంద్రసేనారెడ్డి, వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వెంకట్‌గౌడ్, మాజీ సర్పంచులు వెంకట్‌రావు, రాంరెడ్డి, రమణాగౌడ్, శ్రీనివాస్, లింగం, వెంకటేశం, శంకర్‌గౌడ్, బీఆర్‌ఎస్ పార్టీ గ్రామాధ్యక్షులు పర్శరాంలు, సిద్దరాంరెడ్డి, సాయికుమార్, భూమాగౌడ్, సీనియర్ నాయకులు తిరుపతిరెడ్డి, నాగేశ్వర్, అశోక్‌గౌడ్, ఏఎంసీ మాజీ డైరెక్టర్లు విశ్వప్రసాద్, ఆది రాజయ్య, మాజీ ఉపసర్పంచులు తిరుపతిగౌడ్, మల్లేష్, మాజీ వార్డు సభ్యులు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు.

గత కొన్నేళ్లుగా బీఆర్‌ఎస్ పార్టీలో పని చేస్తున్నప్పటికీ కొంత మంది నాయకుల తీరువల్ల కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. బీఆర్‌ఎస్ పార్టీ గెలుపు కోసం మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సైతం కష్టపడ్డప్పటికీ కొందరి నాయకుల వల్ల పార్టీకి నష్టం వచ్చిందని వారు అసహనం వ్యక్తం చేశారు. ఉద్యమ కాలం నుంచి బీఆర్‌ఎస్ పార్టీలో పని చేస్తున్న పార్టీ తగిన గుర్తింపు ఇవ్వడం లేదని రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయడంలో తమ వంతు పాత్ర పోషిస్తూ భాగస్వాములం అయ్యేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

డబుల్ బీటీ రోడ్డు పనులు చేయించండి

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని అడ్లూర్‌ఎల్లారెడ్డి గ్రామంలో ఇటీవల చేపట్టిన డబుల్ బీటీ రోడ్డు నిర్మాణ పనులను పున:ప్రారంభించాలని గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శనివారం ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావును కలిసి విన్నవించారు. రోడ్డు విస్తరణలో 11 కేవీ కరంట్ తీగలు అడ్డంగా ఉన్నాయని దాన్ని వెంటనే తొలగించాలని సూచించడంతో వెంటనే ట్రాన్స్‌కో ఎస్ఈతో ఎమ్మెల్యే మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించాలని సూచించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు ట్రాన్స్‌కో ఎస్ఈని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జనార్ధన్, ఆకుల సిద్దిరాములు, శెకెల్లి బాల్‌రాజు, విండో చైర్మన్ సదాశివరెడ్డి తదితరులున్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

తుక్కుగూడకు కాంగ్రెస్ శ్రేణులు



భిక్కనూరు నుంచి తుక్కుగూడ కాంగ్రెస్ జనజాతర సభకు వెళ్తున్న కాంగ్రెస్ నేతలు

హైదరాబాద్‌లోని తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన జన జాతర సభకు శనివారం జిల్లానుంచి కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లాయి.



సరంపల్లి నుంచి..



కామారెడ్డి పట్టణం నుంచి..



దోమకొండ నుంచి..



నిజాంసాగర్ నుంచి..

నిరుపేదలకు అండగా కాంగ్రెస్



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూకంటి సంగారెడ్డి అన్నారు. మండలంలోని వజ్జపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు సాయిలుకు చెందిన నివాసపు గుడిసె కాలిపోగా విషయాన్ని ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రభుత్వం పంపిణీ చేసే ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో మొదటి ప్రాధాన్యత వారికే ఇస్తామని కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా కల్పించినట్లు తెలిపారు. సేవాదళ్ నాయకుడు లింగాగౌడ్, వజ్జపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు గాదె చిన్నన్న తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలను సజావుగా నిర్వహించాలి



ఎల్లారెడ్డి: పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించాలని ఆర్డీవో మన్నె ప్రభాకర్ అన్నారు. శనివారం మోడల్ డిగ్రీ కళాశాలలో ఏపీవోలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏపీవోల శిక్షణ కార్యక్రమంలో ఆర్డీవో మాట్లాడుతు ఏపీవోలు పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సక్రమంగా నిర్వహణకు కృషి చేయాలని, ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పోలింగ్ జరిగేలా చూడాలని అన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ మహేందర్‌కుమార్, సెక్టార్ ఆఫీసర్లు వెంకటేశం, పుట్ట సాయిబాబా, అరవింద్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని గెలిపించాలి

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో కలసిమెలిసి పనిచేసి రాబోయే పార్లమెంటు ఎన్నికలలో బీజేపిని గెలిపించాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఎల్లారెడ్డి నియోజకవర్గం ఇంచార్జీ బానాల లక్ష్మారెడ్డి అన్నారు. తాడ్వాయి మండలంలోని ఎండ్రియాల్ గ్రామంలో శనివారం బీజేపీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా పార్టీజెండాను ఎగురవేశారు. అలాగే బీజేపీ టిఫిన్ బైఠక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ప్రధాని మోదీ అమలు చేస్తున్న పథకాలను ప్రతిఒక్కరికీ వివరించాలన్నారు. జహీరాబాద్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి బీబీపాటిల్‌ను గెలిపించుకోవాలని పేర్కొన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, నాయకులు వెంకట్‌రావు, రవీందర్‌రావు, గంగారెడ్డి, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, నర్సారెడ్డి, నరేందర్‌రెడ్డి, రాజాగౌడ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బాణాల లక్ష్మారెడ్డి

సంక్షిప్తం

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

భిక్కనూరు : మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన మిద్దె సిద్దయ్య శనివారం వేకువ జామున ఆకస్మాత్తుగా మృతిచెందాడు. మృతుని కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో షబ్బీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 4వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చింతనూరి సిద్దరాములు, నేతలు వెంకన్నగారి బాగారెడి ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు తుడుం జీవన్, ఎల్లయ్య అనిల్ తదితరులున్నారు.

బోరు తవ్వించిన నాయకులు

బిచ్కుంద(జుక్కల్) : మండలంలోని కందర్‌పల్లిలో శనివారం కాంగ్రెస్ నాయకులు బోరుకోసం భూమి పూజ చేశారు. ఏఎంసీ చైర్మన్ నాగనాథ్ పటేల్ మాట్లాడుతూ గ్రామంలో తాగునీటిసమస్య ఉందని ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే బోరు మంజూరు చేయించారన్నారు. ఈ కార్యక్రంలో మండల అధ్యక్షుడు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం



రాజంపేట : ఇటీవల నవోదయకు ఎంపికైన శివాయిపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సాత్విక్ రావు, రిశ్వేందర్ రెడ్డి, శ్రీముద్‌ను గ్రామ మాజీ సర్పంచ్, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి సంధ్య బాల్‌రాజ్ విద్యార్థులను శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ముదాం స్వామి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్ రైతు దీక్షకు తరలిన నాయకులు



కామారెడ్డి రూరల్ : మాజీ సీఎం కేసీఆర్ పిలుపు మేరకు శనివారం కామారెడ్డి మున్సిపల్ ఎదుట చేపట్టిన రైతుకు మద్దతు దీక్ష కార్యక్రమానికి మండలంలోని బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గూడెం బాల్‌రాజు, బండారి నర్సారెడ్డి, నిట్టు లింగారావు, లక్ష్మీపతియాదవ్, రాజేందర్ తదితరులున్నారు.

నేడు బాన్సువాడలో దావతే ఇఫ్తార్

బాన్సువాడ : బాన్సువాడలో ఆదివారం దావతే ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఖలేక్ అన్నారు. సాయంత్రం భారత్ గార్డెన్‌లో నిర్వహించే దావతే ఇఫ్తార్‌కు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్, బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి ఏనుగు రవీందర్‌రెడ్డి హాజరవుతున్నారని ఆయన అన్నారు.

బీజేపీ నుంచి తొలగింపు

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : బీజేపీ సిద్ధాంతాలను ధిక్కరించిన ఒకరిని పార్టీ నుంచి తొలగించినట్లు ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మార రమేశ్‌రెడ్డి తెలిపారు. మండలంలోని తిర్మన్‌పల్లి గ్రామానికి చెందిన రాగుల స్వామి గౌడ్ గత అసెంబ్లీ ఎన్నికల్లో లావాదేవీల విషయంలో అక్రమాలకు పాల్పడినందుకు జిల్లాస్థాయి కమిటీ ఆదేశాల మేరకు పార్టీ నుంచి తొలగించినట్లు ఆయన పేర్కొన్నారు.